ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 25.08.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ వైభవాన్ని సంతరించుకొనేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

2. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ తెలిపారు.

3. ప్రజల్లో సేవాభావం పెంపొందించడమే తాము నిర్వహిస్తున్న శ్రమదానం ప్రధాన లక్ష్యమని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు.

4. రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల్లో ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

**CM- OSMANIA:**

గిరిజన, మైనారిటీ, బలహీన వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వగలిగేది విద్య మాత్రమేననీ , విద్యను అందిపుచ్చుకుని జీవితంలో ప్రగతి సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు పిలుపు ఇచ్చారు. ఇతర ప్రలోభాలకు లోను కావద్దనీ సూచించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఠాగూర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యారంగ మార్పులు - ప్రభుత్వ ప్రణాళికలపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం తేవటానికి , సామాజిక చైతన్య వేదికలయ్యేలా ప్రభుత్వం పలు చర్యలు తీసుకుందన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రపంచ విశ్వవిద్యాలయాల్తో

పోటీ పడగలిగేలా అభివృద్ధి చేసేందుకు ఒక కమిటీ వేసి ప్రణాళికలు సిద్ధం చేయాలనీ ముఖ్యమంత్రి సూచించారు.

(SoundByte-CM)

---MSL

HARISH RAO

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని కోరారు. జాబ్ క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్ గా చేశారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

(PN)

**NLG - DAMODARA**

నల్గొండలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో లాప్రోస్కోపీ యూనిట్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ప్రారంభించారు. కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. నాగేశ్వర్‌రెడ్డి, విప్ బీర్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడుతూ... కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఆసుపత్రులను ఆధునీకరించడంతో పాటు పేద రోగులకు మెరుగైన వైద్యం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఆస్పత్రి అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు.

(PTC)

**KARIMNAGAR – MEENAKSHI NATARAJAN**

కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , టిపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షీ నటరాజన్ మాట్లాడుతూ... ప్రజల్లో సేవాభావం పెంపొందించడమే శ్రమదానం ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామాభివృద్ధి, సమాజ అవసరాలకు తోడ్పడే దిశగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో కలసికట్టుగా ఉంటుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. శ్రమకు ప్రాధాన్యం ఇస్తూ , ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సు కోసం ముందడుగు వేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

(PTC)

**SIB – SC**

ఫోన్ ట్యాపింగ్ కేసులో తనను వేధిస్తున్నారంటూ ఎస్ ఐ బి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు దాఖలు చేసిన పిటీషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇప్పటికే పది సార్లు విచారణకు హాజరైనట్లు ప్రభాకర్ రావు తరపు లాయర్ ధర్మాసనానికి విన్నవించారు. అయితే విచారణకు ఆయన సహకరించడం లేదని ప్రభుత్వం తరపు లాయర్ వారించారు. దీంతో మధ్యతర రక్షణ కొనసాగుతుందని, విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెల 22కు వాయిదా వేసింది.

( DESK)

KISHAN REDDY - TIRUMALA

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ వేకువ జామున కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ... దేశమంతటా మంచి వర్షాలు పడ్డాయని, రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు చెప్పారు.

సైనికులు పట్టుదలగా, అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. సైనిక శక్తి, దేశ భద్రత మరింత శక్తిమంతంగా ఉండాలని పేర్కొన్నారు.

(DESK)

**బ్రేక్**

**ASIFABAD**

గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆసిఫాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ రాథోడ్ శేషారావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు, ముఖ్యంగా రైతులకు విద్యుత్ పట్ల అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం కల్పిస్తున్నామన్నారు. ఆసిఫాబాద్ మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ.... జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా కృషి కొనసాగుతుందన్నారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి వాటిని యుద్ధ ప్రాతిపదికన సరి చేస్తున్నమని చెప్పారు.

(PTC)

**ASIFABAD – V/B**

వినాయక చవితి ఉత్సవాలను సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్ తెలిపారు. ఉత్సవాల ఏర్పాట్ల పై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్సవాల కోసం బలవంతంగా చందాలను వసూలు చేయరాదని, లక్కీ డ్రా లాంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బైట్.... బాలాజీ వర ప్రసాద్

(PTC)

**AMIT SHAH**

ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులను తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకించడంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. వాళ్లు జైలుకెళితే అక్కడి నుంచే ప్రభుత్వాన్ని నడిపించాలని చూస్తున్నారని అన్నారు. జైలునే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి నివాసంగా మార్చుకొని ఆదేశాలు జారీ చేస్తారని చెప్పారు. 130వ రాజ్యాంగ సవరణ బిల్లు కచ్చితంగా ఆమోదం పొందుతుందన్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీల్లోనూ చాలా మంది నైతిక విలువలు కలిగిన నాయకులున్నారని ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో అమిత్ షా స్పష్టం చేశారు.

(DESK)

**PEDDAPALLY**

ప్రపంచ విలువిద్య యువజన చాంపియన్ షిప్ పోటీల్లో కాంపౌండ్ అండర్ 21మహిళల విభాగంలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత తానిపర్తి గోల్డ్ మెడల్ సాధించిందిఈ ఘనత సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా రికార్డు నెలకొల్పింది. ఉత్కంఠభరితంగా సాగిన అండర్- 21 మహిళల కాంపౌండ్ ఫైనల్లో చికిత 142-136తో కొరియాకు చెందిన యెరిన్ పార్క్ పై విజయం సాధించింది.

(PTC)

**JAGITHYALA**

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహక ఉపకార వేతనాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ హైదరాబాద్ వెల్ఫేర్ కమిషనర్ డి. శ్రీనివాసులు అన్నారు. జగిత్యాల జిల్లా పురాణీపేట్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నేషనల్ స్కాలర్ షిప్ అవగాహన - రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీడీ కార్మికుల పిల్లలకు కేంద్ర

ప్రభుత్వం 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు 2 వేల రూపాయల వరకు ఉపకార వేతనాలు అందచేస్తుందన్నారు.

బైట్.... డి. శ్రీనివాసులు

(PTC)

**SIRCILLA - COLLECTOR**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 255 గ్రామపంచాయతీల పరిధిలోని క్లస్టర్ వాటర్ షెడ్ నిర్మాణానికి క్రైటీరియా, వెయిటేజ్ ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ప్రధానమంత్రి కృషి సించాయే యోజన పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి నీటి చుక్కను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ పంట పోలాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం హర్ కేత్ కో పానీ నినాదంతో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన పథకం ప్రవేశ పెట్టిందని అన్నారు.

(PTC)

**WARANGAL**

నిర్దేశిత గడువు లోగా స్మార్ట్ సిటీ మిషన్ పనులు పూర్తి చేయాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ మిషన్ అభివృద్ధి పనులపై కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... స్మార్ట్ సిటీ మిషన్ లో భద్రకాళి బండ్ , వడ్డేపల్లి బండ్, ఉర్సు రంగసముద్రం అభివృద్ధి పనులు అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

(PTC)

**GHMC**

గ్రేటర్ హైదరాబాద్ లో ఈవాళ, రేపు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు GHMC ఒక ప్రకటనలో తెలియచేసింది. గ్రేటర్ లోని 150 డివిజన్ల పరిధిలో విగ్రహాల పంపిణీ

కొనసాగుతుందని పేర్కొంది. సంచార వాహనాల ద్వారా కూడా కాలనీలలో విగ్రహాల పంపిణీకి చర్యలు తీసుకున్నామని తెలిపింది. ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను పూజించి, పర్యావరణ పరిరక్షణకు అడుగులు వేయాలని పిలుపునిచ్చింది.

(PN)

**RAINS**

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తో పాటుగా తెలంగాణలోని పలు చోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తాయని తెలియచేసింది. తెలంగాణలోని రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, నల్లగొండ మహబూబ్ నగర్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

(DESK)